# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

జూలై - ఆగష్టు - 2018 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## నీ సహవాసము ఎవరితో?

**"ఆయనతో సహవాసము చేసినయెడల నీకు సమాధానము కలుగును ఆలాగున నీకు మేలు కలుగును" (యోబు 22:21).**

ఆయనతో సహవాసం చేసినయెడల నీకు మేలు కలుగునని పై లేఖన భాగాలలో వ్రాయబడి వుంది. ఆయన అనగా మన ప్రభువైన యేసుక్రీస్తు. యేసయ్యతో సహవాసము చేసిన యెడల ఆ దేవాతి దేవుడు నీకు సమాధానమును ఇస్తానని, నీకు మేలు చేస్తానని మాట్లాడుచున్నాడు. ఎందుకంటే ఆ యేసయ్యకు మరొక పేరు షాలేము రాజు అనగా సమాధాన అధిపతి. సమాధానపురాజుతో సహవాసం చేస్తే తప్పకుండా మనకు సమాధానం దొరుకుతుంది.

చాలామంది కుటుంబాలలో సమాధానము ఉండదు. సమాధానము లేకుండానే, జీవితాలను వెళ్ళబుచ్చుతున్నారు. భర్తతో, భార్యకు సమాధానం ఉండదు, భార్యతో భర్తకు సమాధానము ఉండదు. తల్లిదండ్రులకు పిల్లలతో సమాధానము ఉండదు. అత్తకు కోడలికి సమాధానము ఉండదు ఇంటి పరిస్థితి ఇలా ఉండగా, బయట నీ ఉద్యోగములో నీ తోటి ఉద్యోగస్తులతో సమాధానము ఉండదు. నీవు

ఎవరినైతే స్నేహితునిగా భావిస్తావో నీ స్నేహితునితో నీకు  సమాధానం ఉండదు. సమాధానం లేకుండానే చాలామంది ఈ లోకములో జీవిస్తున్నారు. అటు కుటుంబాలలో సమాధానం ఉండదు, బయట వ్యక్తులతో సమాధానం ఉండదు ఇలా జీవితకాలమంతా అసమాధానముతోనే బ్రతికేవారు కోకొల్లలుగా మనకు కనిపిస్తారు.

ప్రియమైన దేవుని బిడ్డలారా దేవుడు మీ కుటుంబములో సమాధానాన్ని కోరుకుంటున్నాడు. నీ కుటుంబములో నీవు సంతోషముగా బ్రతకాలని, నీవు ఎల్లవేళల సంతోషము చేత ఆయురారోగ్యాలచేత నింపబడాలని దేవుడు కోరుచున్నాడు. పరిశుద్ధ గ్రంథములో చాలామంది యేసుప్రభువు దగ్గరకు రకరకాల రోగాలతో, వ్యాధులతో బాధపడుతూ దేవునియొద్ద మేలులు పొందాలని వచ్చిన వారు ఉన్నారు. వారందరితో ప్రభువు మాట్లాడిన మాట ఏమిటంటే అమ్మా! సమాధానముతో ఇంటికి వెళ్ళు, కుమారుడా! సమాధానముతో ఇంటికివెళ్ళు. నీవు సమాధానము లేకుండా నాదగ్గరకు వచ్చావు. ఈరోజు నిన్ను నేను సమాధానముతో పంపిస్తున్నాను. అని తన దగ్గరకు వచ్చిన వారినందరిని కూడా సమాధానముతో  పంపించాడు.

ఈరోజు నీ జీవితములో నీ కుటుంబములో సమాధానం ఉందా? సమాధానముతో మీరు జీవిస్తున్నారా? మీ హృదయములో సమాధానము రాజ్యమేలుతుందా? ఒకప్రక్క అప్పులు రోగాలు, దరిద్రం, శాపం, కన్నీరు, వేధన రకరకాలైన సమస్యలు, కలవరాలు నీ కుటుంబాన్ని పీడిస్తుంటే నీ కుటుంబములో నీవు సమాధానము లేకుండానే ఉంటున్నావు. నీ హృదయాన్ని ఎరిగిన దేవుడు, నీకుటుంబ పరిస్థితిని ఎరిగిన దేవుడు ఈరోజు నీతో మాట్లాడుచున్నాడు నేను నీకు సమాధానమును ఇస్తాను. నీవు సమాధానం లేకుండా ఎన్ని దినాలు జీవిస్తావు? సమాధానం లేనివారికి నెమ్మది ఉండదు, రోగాల చేత బాధపడేవారికి సమాధానం ఉండదు, అప్పుల చేత బాధపడేవారికి సమాధానం ఉండదు, కుటుంబసమస్యలచేత బాధపడేవారికి సమాధానం ఉండదు. నీవు

సమాధానముతో లేకపోవడం ప్రభువు చూచి ప్రభువు నీతో మాట్లాడుచున్నాడు సమాధానము లేకుండా నీవు ఏపని చేసినా అది నీకు ఆశీర్వాదకరముగా, దీవెనకరముగా ఉండదు. నీకు సమాధానం ఇవ్వాలని, నీ కుటుంబము సమాధానము చేత నింపబడాలని, భార్య భర్తల మధ్య సమాధానం కలగాలని, నీ కోడలితో, నీ అత్తతో సమాధానం అనే బంధాన్ని దేవుడు కలుపుతున్నాడు.

ప్రియమైన దేవుని బిడ్డలారా, ఈ లోకంలో క్షణికమైన నశించిపోయే ఏ వస్తువు ద్వారా నీకు సమాధానం కలుగదు. నీకు సమాధానం కలిగించేది ఒకరు మాత్రమే ఆయనే మనం ఆరాధించే యేసుక్రీస్తులవారు. అందుకే యోబు భక్తుడు అంటున్నాడు నీకు ఈ లోకములో ఎక్కడ సమాధానం దొరకదు కాని నీవు దేవునితో సహవాసం చేసినయెడల నీకు సమాధానం దొరుకుతుంది. మనం దేవునితో సహవాసం చేయాలి. దేవునితో సహవాసం చేస్తే నీకు సమాధానం కలుగుతుంది. రెండవదిగా నీకు మేలు కలుగుతుంది.

నీ ఇంటిలో ఎంత బంగారం ఉన్నా, ఎన్ని ఆస్తి పాస్తులు ఉన్నా నీకు సమాధానం లేకపోతే నీవు ఎలా జీవించగలవు? దేవుడు ఇచ్చే సంతోషం, దేవుడు ఇచ్చే ఆనందం, దేవుడు ఇచ్చే శాంతి సమాధానం నీవు అనుభవించాలంటే నీవు దేవునితో సహవాసం చేయాలి. ఈ లోకములో ఎవరెవరితోనో సహవాసాలు చేస్తాం, పనికి మాలినవారితో సహవాసం చేస్తాం అందునుబట్టి నీవు ఆశీర్వదింపబడుచున్నావా? ఆశీర్వదింపబడుట లేదు కాని ఇంకా పాపానికి, త్రాగుడుకు, సినిమాలకు, దొంగతనాలకు, వ్యభిచారాలకు, చెడు అలవాట్లకు వ్యసనాలకు బానిసలుగా మారిపోతున్నారు. పెద్దలు అన్నట్లుగా ఒక ఆరు నెలలు సహవాసం చేస్తే వాడు వీడవుతున్నాడు వీడు వాడుఅవుతున్నాడు. వారు త్రాగేవారా ఇతను త్రాగుతున్నాడు, వారు సినిమాలకు వెళ్ళేవాళ్ళ ఇతను వారితోపాటు వెళు న్నాడు, వారు అబద్దాలు ఆడుతున్నారా ఇతను అబద్దాలు నేర్చుకుంటున్నాడు. దీని అంతటికి కారణం ఏమిటంటే సహవాసం. ఒక మనిషి సహవాసం అతని స్థితిగతులను పాపానికి ప్రభావితం చేస్తుంది. అయితే మనం దేవునితో సహవాసం

చేస్తే మన జీవితాలలో సమాధానం కలుగుతుంది. రెండవదిగా మేలులు కలుగుతాయి.

మరి దేవునితో సహవాసం చేయడం ఎలా? మానవుడు దేవునితో సహవాసం చేయడానికి దేవుడైతే మనిషి కాదు కదా? ఆయన దహించు అగ్నియైయున్నాడు. ఆయన దగ్గరకు ఎవరు వెళ్ళాలి? ఆయనతో ఎవరు కూర్చోవాలి? మనం కూర్చోగలమా? నడవగలమా? మాట్లాడగలమా? ఆయన జీవము కలిగిన దేవుడు. ఒక సూర్యున్ని చూడడానికి మన కన్నులు సరిపోవు. మరి సూర్య చంద్ర నక్షత్రములను విశ్వాన్నే సృష్టించిన సృష్టికర్తను మనం ఎలా చూడగలం? ఎవరు ఇంతవరకు ఆయనను చూడలేదు. ఏ వ్యక్తి, ఏభక్తుడు ఆయనను ఇంతవరకు చూడలేదు. నరవతారిగా ఈ లోకానికి వచ్చిన యేసయ్యను చూసాము కాని మహిమతో నింపబడిన మహిమాన్వితమైన స్వారూప్యం ఏ నరమాత్రుడు చూచి బ్రతుకలేడు. మరి ఆయనతో సహవాసం ఎలా చేయగలము? దేవునితో నీవు సహవాసం చేస్తే నీకు ఏమి దొరుకుతుంది. ఆయనతో సహవాసం చేయాలంటే **మొట్టమొదట నీవు చేయవలసిన పని దేవునివాక్యాన్ని రేయిపగలు ధ్యానించాలి.** ప్రతి దినము నీకు సమయం దొరికినప్పుడెల్ల నీవు ధ్యానించాలి. అందుకే కీర్తనకారుడు అంటాడు యెహోవా ధర్మశాస్త్రమును దివారాత్రులు ధ్యానించువాడు ధన్యుడు. నీ కుటుంబములో ఎందుకు సమాధానము లేదు? నీ ఇంటిలో ఎందుకు మేలు జరగడం లేదు? దేవుడు నీకిచ్చిన ధర్మశాస్త్రాన్ని జీవము కలిగిన మాటలను నీవు చదవడం లేదు గనుక ఆ దేవుని స్వరం నీవు వినలేకపోతున్నావు. దేవుని వాక్యాన్ని నీవు దివారాత్రులు చదవడం ద్వారా దేవునికి నీకు సహవాసబంధం కుదురుతుంది. ఇంతవరకు మీరు కష్టం వచ్చినప్పుడు బాధవచ్చినప్పుడు సమస్యలు వచ్చినప్పుడే బైబిల్ చదువుతున్నారా? అయితే ప్రభువు మిమ్ములను క్షమించునుగాకా! ఈ దినమునుండి తప్పకుండా దేవునివాక్యాన్ని చదవగలిగితే దేవునితో నీ సహవాసాన్ని ధృఢపరచుకున్నవాడవు అవుతావు. దేవునితో సహవాసం, వాక్యం దివారాత్రులు చదివేవాడు ధన్యుడు. వానికి మేలు కలుగుతుంది.

పదిమంది కుష్టురోగులను యేసయ్య బాగుచేస్తే పదిమందిలో తొమ్మిది మంది వారి వారి ఇండ్లకు వెళ్ళిపోయారు. ఆ పది మందిలో ఒక్కడు అయ్యో! ఈ భయంకరమైన రోగముతో నేను బాధపడుతుంటే నా బంధువులు నా ఇంటివారు, నా ఊరివారు నన్ను వెలివేసారు. ఊరిబయట నన్ను పారవేసారు. ఇంత భయంకరమైన రోగము నుండి నన్ను విడిపించిన నా యేసయ్య దగ్గరకు వెళ్ళి నేను కృతజ్ఞత చెప్పుకుంటాను. అని ఆ పది మందిలో ఒకడు కృతజ్ఞత కలిగినవాడై యేసయ్య దగ్గరికి వెళ్ళాడు. అయ్యా ! నేను ఏమి చేసానని ఇంత మేలు చేసావు? అందరికి దూరమై కొండలో రాళ్ళ మధ్యలో తల దాచుకున్న కుష్టురోగిని నన్ను బాగు చేసావు. నీకు వందనాలు అని కృతజ్ఞత తెలుపుకున్నాడు.

మిగతా తొమ్మిది మంది ఎక్కడికి వెళ్ళారు? వారికి కృతజ్ఞతలేదు. ఈ రోజు నీవు బైబిల్ ఎందుకు చదవడం, ధ్యానించడం లేదంటే నీకు కృతజ్ఞత హృదయం లేదు. దేవుడు నీ జీవితంలో చేసిన మేలుకు కృతజ్ఞత చూపలేదు.

ప్రియమైన దేవుని బిడ్డలారా గమనించండిఆ యేసుతప్ప నీ కుటుంబాన్ని కట్టేవాడు ఇక ప్రపంచంలో ఎవరు లేరు. ఆయనతో సహవాసం చేయాలంటే పరిశుద్ధ గ్రంథంతో సహవాసం చేయు. వాక్యం ద్వార ప్రభువు నీతో మాట్లాడుతాడు. నీ పట్ల ఆయనకున్న ప్రేమఅంతా వాక్యం ధ్యానించడం ద్వారా నీకు అర్ధమవుతుంది. తద్వార దేవునితో నీకు అన్యూన్య సహవాసం ఏర్పడుతుంది. **రెండవదిగా నీవు ప్రార్ధనలో ఉండి దేవునితో సహవాసం చేయాలి.** వాక్యం ధ్యానించడం ద్వారా దేవుడు నీతో మాట్లాడుతాడు. ప్రార్ధన చేయడం ద్వారా నీవు దేవునితో మాట్లాడతావు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుతూవుంటే ఇద్దరి మధ్య సహవాసబంధం ఏర్పడుతుంది. మన గృహాలు మనహృదయాలు ప్రార్ధనతో సహవాసం చేయాలని లేఖనాలు సెలవిస్తున్నాయి. మన ఇంట్లో ఎప్పుడు చూసినా ప్రార్ధనా ఉండాలి. మన ఇంట్లో టీ.విలు మ్రోగకూడదు, అరుపులు ఉండకూడదు, ప్రార్ధనశబ్ధం ఇంట్లో ధ్వనించాలి. సమయం దొరకగానే ప్రార్ధన వంటపని అయిపోగానే ప్రార్ధన, పని అంతా అయిపోగానే ప్రార్ధనచేసి, ప్రార్ధనతో ఇల్లంతా నిండిపోవాలి. నీ ఇంట్లో ఎంత సమయం ప్రార్ధన చేస్తున్నావు? ఎన్నిగంటలు ప్రార్ధనలో గడుపుతున్నావు?

ఉదయం సాయంత్రం ప్రార్థన చేస్తున్నావా? ఈ కార్యాలు ఏమిచేయకుండా యేసయ్యా మాగిన్నెలన్ని నింపునాయనా అంటే దేవుడునీకు ఆటవస్తువుగా కనిపిస్తున్నాడా? ఆయనఒక ప్రతిమగా కన్పిస్తున్నాడా? ఎప్పుడుచూసినా టీ.వినే ముందుపెట్టుకొని దానిముందునుండి లేచేదిలేదు, ప్రార్థన చేసేదిలేదు. నీ ఇంటిని దరిద్ర్యంగా మార్చేసింది టీ.వి. 24గం॥ టీ.వి చూసి కళ్లు కాయలైపోయాయి. ఆ టీ.వి నీ అప్పులు తీర్చాయా? నిన్ను బాగుచేసాయా? నీకు ఏమైనా ఫలితాన్ని ఇచ్చాయా? నీవు మంచివే చూసావేమో వాటిద్వారా నీకేమైనా మంచి జరిగిందా? జరగలేదు. నీవు ప్రార్థనతో నీ యింటిని నింపుకోవడంలేదు. నీ యింట్లో ధనాన్ని ఐశ్వర్యాన్ని దుక్కిటెద్దులను మేకమందలను ప్రభువు ఇవ్వలేక కాదు. నీవు మొదట నీ గృహాన్ని ప్రార్థనాగోపురంగా మార్చు. మోకాళ్లు నల్లబడితే నీ ముఖం ప్రకాశిస్తుంది. ప్రార్థనలేని ముఖంలో దైవకళ కన్పించదు ప్రార్థనలేకుండా ఏదైనకార్యం నీ గృహంలో జరుగుతుందని అనుకోవడం నీ భ్రమ. సమయం దొరికినప్పుడెల్లా ఎవరితోపడితే వారితో ముచ్చట్లు పెట్టకు, వ్యర్థమైన సంభాషణలు మానివేసి ప్రభుపాదాల చెంత మోకరించి నీ గృహాన్ని హోమద్రవ్యంతో నింపినయెడల దేవుడు నీకోసం ఆకాశంలో ఉన్న మంచి ధననిధిని తెరుస్తాడు. ప్రార్థన అనేది అయస్కాంతంలాంటిది. అయస్కాంతానికి ఉన్న లక్షణం ఇనుమును వెంటనే ఆకర్షించడం. ప్రార్థనకుఉన్న గుణం దేవుని సన్నిధిలో ఉన్న ఆశీర్వాదాలను వెంటనే ఆకర్షిస్తుంది. తద్వారా గృహాలు ఆశీర్వదింపబడ్తాయి.

ప్రార్థన చేయడం ఇది దేవునితో సహవాసం చేసేవిధానం. మెలకువగా ఉండి రోషముతో ప్రార్థన చేయాలి. విశ్వాససముతో మోకాళ్లూని ప్రార్థించాలి. అందుకే ప్రార్థన గురించి యేసుప్రభువు మాట్లాడాడు ఒకరోజు యేసు ప్రభువు మరియు శిష్యులు మేము ఎలా ప్రార్థన చేయాలని అడిగారు. అప్పుడు యేసయ్య ప్రార్థన చేయడం నేర్పించాడు.

**"కాబట్టి మీరీలాగు ప్రార్థన చేయుడి, పరలోకమందున్న మాతండ్రి, నీ నామము పరిశుద్ధపరచబడునుగాక, నీ రాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లును భూమియందును నెరవేరును గాక, మా అనుదినఆహారము నేడుమాకు దయచేయుము. మా**

ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములను క్షమించుము. మమ్మును శోధనలోనికి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము. ........ (మత్తయి 6:9)"

అని విద్యలేని పామరులకు అజ్ఞానులకు ప్రార్థన చేయడం నేర్పించి ఇలా ప్రార్థన చేయండి అని చెప్పాడు. ప్రార్థన చేయడం ద్వారా దేవునితో మనకు సహవాసం ఏర్పడుతుంది. అందుకే దేవునితో సంబంధం కలిగి వుండడం దుష్టుడైన సాతానుకు ఇష్టంలేదు. గనుక ప్రార్థన చేస్తామనే సమయానికి ఏదో ఒక ఆటంకం వస్తుంది. ఎవరో ఒకరు వచ్చి నిన్ను ఆటంకపరుస్తారు. ప్రార్థనలో నిన్ను గడప నివ్వడు కారణం ప్రార్థనలో నీవు దేవునితో బంధాన్ని సహవాసాన్ని పెంచుకుంటున్నావు గనుక సాతాను నిన్ను ప్రార్థన చేయనివ్వడు. ఈ శాపగ్రస్తమైన వాటిని విడిచిపెట్టి పరిశుద్ధమైన కార్యాలు చేస్తూ దేవుని సన్నిధిలో ప్రార్థన చేస్తూ, ప్రార్థనతో దేవునితో సహవాసం కలిగి యుందాము. నీవు దేవునితో సహవాసం కలిగినన్ని దినాలు సాతానుడు నిన్ను ఏమిచేయలేడు.

**మూడవదిగా దేవుని సేవకులతో సహవాసం చేయాలి.** నీకేదైన మేలు చేస్తే సేవకులతో పంచుకోవాలి. కష్టమేదైనా వస్తే సేవకులకు చెప్పి దానిని పరిష్కరించుకోవాలి. సేవకులతో కలిసి దేవుని పనిలో నీవు తిరుగుతూ వుండాలి. ప్రతిరోజు నీవు నీ పనులన్ని ముగించుకొని నీ పక్కింటివాళ్ళ దగ్గర కూర్చుంటావు! ఎందుకంటే నీ పక్కింటివారితో నీకు సహవాసం ఉంది గనుక నీవు వెళ్ళి అక్కడ కాలక్షేపము చేస్తావు. అలాగే దేవుని బిడ్డవైన నీవు యేసుప్రభువును స్వంత రక్షకునిగా, దేవునిగా అంగీకరించి ఆయన రక్తములో నీ పాపమును కడుగుకొని ఆయన రక్షణ అంగీకరించిన నీవు దేవునితో దేవుని సేవకులతో సహవాసం చేయాలి. సేవకులతో కలిసి నీవు దేవుని పరిచర్యలో తిరుగుతూ వుండాలి. నీవు ఎవరితోనో సహవాసం చేస్తున్నావు ఒకరోజు నీకు ఏదో కష్టం వచ్చింది. అప్పుడు వారు ఏంచేస్తారు? హాస్పటల్ వెళ్ళి చూపించుకో అని సలహా ఇస్తారు. హాస్పటల్‌కు వచ్చి వారంరోజులు నీ దగ్గరనే వున్నారు. వారు ఇచ్చిన డబ్బులు నీకు ఆరోగ్యమియ్యలేవు. వారు పడక ప్రక్కనే ఉండి సహాయం చేసినా నీకు స్వస్థత

కలుగదు. అదే నీవు దేవుని సేవకులతో నీవు సహవాసం చేస్తే అదే వ్యాధి అదే రోగం వచ్చినప్పుడు వారు నీకు డబ్బులు ఇవ్వకపోయినా నీ పడక దగ్గర లేకపోయినా, వారు ఉన్న స్థలములోనుండి మోకరించి, నీ కొరకు చేతులెత్తి కన్నీటితో ప్రార్థన చేస్తే చాలు. నీ పడకలోనుండి నీవు లేచి ఆరోగ్య వంతునిగా నీవు ఇంటికి వెళ్ళతావు. సేవకులకు నీ కష్ట సుఖాలను చెప్పు ఎందుకంటే నీ గురించి భారంగా ప్రార్థించడానికి నీ సేవకులు తప్ప ఈ భూమిమీద ఎవరూలేరు. ఆ సేవకునికి చెబితే ఆ సేవకుడు నీ వేధన నీ కష్టాన్ని ఎరిగినవాడు గనుక నీకోసం ప్రార్థిస్తాడు. ఇలా సేవకులతో నీవు సహవాసం కలిగి వుండడం ద్వారా నీకు మేలు కలుగుతుంది. త్రాగుబోతులతో , వ్యభిచారులతో, దొంగలతో, మోసగాండ్రతో నీవు సహవాసం చేస్తే నీకు ఎలా ఆశీర్వాదం వస్తుంది? వాక్యముతో సహవాసము చేయు, ప్రార్థన చేసి దేవునితో సహవాసం చేయు, సేవకులతో సహవాసం చేయు. చేసి నీ జీవితములో నీ కుటుంబములో సమాధానము మేలులు అనుభవించు.

**నాలుగవదిగా సంఘముతో సహవాసం చేయి.** సంఘస్తులతో సహవాసం చేయు. సంఘములో ఉన్న పెద్దవారిని తల్లిదండ్రులుగా భావించు! చిన్నవాళ్ళను అన్న తమ్మునిగా, అక్క చెల్లిగా ఒక కుటుంభముగా మనం సంఘముతో సహవాసం చేయాలి. మన యేసయ్య పిల్లలుగా సంఘములో అందరితో సహవాసం చేయాలి. దేవుని సంఘముతో కలిస్తే నీవు బలపడిపోతావు. ఆత్మీయకంగా స్థిరపడిపోతావు. అందుకే సాతాను నిన్ను కలవనివ్వడు. నీకు ఏదైన సమస్య ఉన్నప్పుడు సేవకులను ప్రార్థన సహాయం కోరతావుకదా అలాగే నీ తోటి విశ్వాసుల ప్రార్థన సహాయం నీకు అవసరము. నీ తోటి విశ్వాసులు ఏదైన సమస్యతో ఉన్నారా? అయితే నీ ప్రార్థనసహకారం వారికి అవసరం. ఆవిధముగా ఒకరిపట్ల ఒకరు ప్రేమానురాగాలతో దైవికమైన అనుభవాలతో సహవాసం చేయాలి. అలా సహవాసం చేస్తే నీ కుటుంభములో మేలు కలుగుతుంది. సమాధానానికి అధిపతియైన యేసు నీ ఇంటిలో నివసిస్తాడు. నీకు సహాయం

చేసి నీ ఇంటిచుట్టు కంచెవేసి ఆశ్చర్యకార్యాలు చేస్తాడు.

ఎవరి బాధలు వారివే అన్నట్లుగా తిరగకుండా,దేవుని సంఘముతో నాకేమి పని? నాకు నా బంధువులు లేరా? అనిచాలా మంది సంఘాన్ని చిన్న చూపు చూస్తారు. చాలామంది సేవకునితో సమస్యలు పంచుకొని సేవకునితోనే సహవాసం చేస్తారు. కాని సంఘవిశ్వాసులను లెక్కచేయరు. కొందరైతే కనిపించిన విశ్వాసికి వందనాలు అనికూడా చెప్పరు. సంఘకూడికలలో కుటుంభ కూడికలలో ఉపవాస కూడికల్లో పాల్గొనరు. సంఘ సహవాసానికి దూరముగా ఉంటారు. ఇది చాల విచారకరమైన విషయం. సంఘమంటే క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించినదే సంఘం, క్రీస్తు శరీరమే సంఘం. సంఘ సభ్యులంతా క్రీస్తు శరీరములోని అవయవాలే ఈ లోతైన సత్యాన్ని గ్రహించి కులసంఘాన్ని బంధుబలగాన్ని విడిచి క్రీస్తు శరీరమనెడి సంఘముతో సహవాసము చేయు. సంఘమనే కంచె గలతోటలో నీవు నీ కుటుంబం ఎదగాలి. సంఘానికి బయటలోకములో జీవిస్తూ ఆదివారం వచ్చిపోయే విశ్వాసిగా వుంటే నీకు సమాధానం దొరకదు. సంఘప్రార్థన యెదుట పాతాళధ్వారములు నిలువనేరవు. కావున ఎలాంటి కఠినమైన సమస్యయైనా సంఘప్రార్థనతో పరిష్కారం వుంది.

గనుక దేవునితో, వాక్యముతో, ప్రార్థనతో, సేవకులతో, సంఘముతో సహవాసం చేసి దేవునియొక్క సమాధానాన్ని ఆశీర్వాదాన్ని మనం సొంతం చేసికొందుముగాక. అందుకే యోహాను భక్తుడు అంటున్నాడు మన సహవాసమైతే తండ్రియైన దేవునితోను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడా ఉన్నది అని అంటున్నాడు. మరి నీ సహవాసం ఎవరితో? ఒకసారి ప్రశ్నించుకొని ప్రభువుతో సదాకాలము సహవాసము చేయుదుముగాక.

**ఈ పత్రిక క్రమముగా ప్రచురింపబడునట్లుగా ప్రార్థించండి.**

| | |
|---|---|
| **ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను ఈ అడ్రస్సుకు పంపగలరు** | **M.Jayaraju**<br>**SBI-Bank Branch: Nirmal**<br>**A/c No: 31665876753 IFSC Code: SBIN0006405** |

## నిస్సీ బైబిల్ సెమినార్ (3వ బ్యాచ్) - 2018,
## ఆశీర్వాదకరముగా జరిగించిన దేవునికి స్తోత్రము



దేవుని నామానికి మహిమకలుగును గాకా! జూలై నెలలో 31 రోజులు జరిగిన ***"నిస్సీ బైబిల్ సెమినార్ - 2018"*** ఆశీర్వాదకరంగా దేవుడు జరిగించినాడు. ఆంధ్ర తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుండి స్టూడెంట్స్‌ను దేవుడు నడిపించినాడు. మరియు దైవజనులు అనేకులు వచ్చి సేవా విషయాలు బోధించడం జరిగింది. ఈ సెమినార్‌లో బోధించబడిన అంశాలు- ప్రత్యక్షపు గుడారము, త్రిత్వము, ఆశ్రయపురములు, బలులు, యాజకుని వస్త్రాలు, క్రొత్తనిబంధన సంఘం కట్టే విధానం, యుగములు, సేవకునిపిలుపు, సేవకుని ప్రతిష్ట, పరిశుద్ధాత్మయొక్క ప్రాముఖ్యత, మెల్కిసెదెక్ క్రమము ఇంకా అనేక విషయములు బోధించబడినవి. చాలామంది సేవచేయుటకు తీర్మాణము చేసుకొనియున్నారు. అందునుబట్టి దేవునికి మహిమకలుగును గాకా!

ప్రతి సం॥ జూలై నెలలో 30 రోజుల బైబిల్ సెమినార్ నిస్సీ మినిస్ట్రీస్, నిర్మల్ నందు జరుగును. సేవా ఆసక్తి గలవారు పరిచర్యలో సహకరించాలనుకునేవారు, ఉపదేశ క్రమమును నేర్చుకోవలనేవారు ప్రతి సంవత్సరము జరిగే ఈ సెమినార్‌లో పాల్గొనవచ్చును.

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట
4. NEW ఆశీర్వదించబడిన గృహము

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీనమనస్సుతో చేసిన ప్రార్థన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉద్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2017-19
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi Printing Press, Shastrinagar, Nirmal**